నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | జూన్ 04, 2024 | www.navatelangana.com

ఘనంగా బొడ్రాయి మహోత్సవం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని మోతీ ఘనపూర్ గ్రామంలో సోమవారం బొడ్రాయి మహోత్సవం అభిషేకం.బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ఎంపీటీసీ మనోజ్ఞ ప్రతాప రెడ్డి, మాలతిసర్పంచ్ యాదిరెడ్డి, నరసింహారెడ్డి. గ్రామ పెద్దలు బొడ్రాయి మహోత్స వంలో పాల్గొని అభిషేకం నిర్వహించారు అనంతరం గ్రామంలో ఇంటికొక బోనం చొప్పున బోనాలు బొడ్రాయికి తిప్పుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా బొడ్రాయి మహోత్సవాలు జరుపుకోవాలని కోరారు.

కరాటేలో..చిన్నారుల ప్రతిభ అభినందనీయం



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఆత్మరక్షణ కోసం ఉపయోగించే కరాటే శిక్షణ పూర్తి చేసుకొని చిన్నారులు బ్లాక్ బెల్ట్ సాధించడం అభినందనీయమని అన్నారు. బీజేపీ జాతీయఉపాధ్యక్షురాలు అరుణమ్మ. సోమవారం మహబూబ్‌నగర్‌లోని కరాటే స్పోర్ట్స్ అకాడమీ సంస్థ డైరెక్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులు, వారి పేరె ంట్స్ అరుణమ్మను కలిశారు. ఈ సందర్భంగా అరుణమ్మ కరాటేలో ఏడాది కాలం పాటు శిక్షణ పూర్తి చేసుకొని బ్లాక్ బెల్ట్ సాధించిన చిన్నారులను సన్మానించి బ్లాక్ బెల్ట్ అంద జేసి ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు చిన్నారులు ఇలాంటి ఆత్మరక్షణ విద్య కరాటే లో ప్రావీణ్యం సాధించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉత్కంఠకు తెర

మరో కొద్ది గంటల్లో సారత్రిక ఎన్నికల కౌంటింగ్ మొదలు కానుంది. ముందుగా పోస్టల్‌బ్యాలట్,తర్వాత కౌంటింగ్ చేయడానికి ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు.మహబూబ్‌నగర్,నాగర్‌కర న్నాల్ పార్ల మెంటుకు గత నెల 13న ఎన్నికలు జరిగాయి.రాష్ట్రంలోనే చర్చనీయాంశమైన మహబూబ్‌నగర్ ఎంపీ సీటు ఎవరు గెలుస్తారో అన్న ప్రశ్నకు నేడు సమాధానం రానున్నది. ఎస్సీ నియోజకవర్గం అయిన నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలుపు సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. నేడు మధ్యహ్నం కల్లా వెలువడే ఫలితాల కోసం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలు కానునన్నది.

- సార్వత్రిక ఫలితాల ప్రకటన
- పాలమూరు, నాగర్‌కర్నూల్‌లో జోరుగా మంతనాలు
- 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు
- ముందు పోస్టల్ బ్యాలట్ లెక్కింపు
- మధ్యాహ్నం వరకు ఫలితాలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానానికి 31 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.మొదట 42 మంది నామినేషన్లు వేయగా స్క్రూట్నీ తర్వాత 32 మంది బరిలో నిలిచారు. నాగర్‌కర్నూల్‌లో 34 మంది నామినేషన్లు వేయగ బరిలో 19 మంది నిలిచారు. మహబూబబ్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 16,82,470 మంది ఓటర్లు ఉండగా 12,18,597 మంది ఓటర్లు నామినేషన్లు వేశారు.ఇక్కడ 72.43 శాతం ఓటింగ్ నమోదయ్యింది. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 69.46 శాతం ఓటింగ్ చేశారు. 17,38,254 మంది ఓటర్లకు గాను 12,07,471 మంది ఓట్లు వేశారు. ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. మొదలుకొని పోలింగ్ వరకు అత్యంత ఉత్కంఠ వాతావరణం నెలకొన్నది. నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తలపడినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్యనే పోటీ నెలకొన్నది. మహబూబ్‌నగర్‌లో మాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే పోటీ నెలకొన్నది. అయితే చివరి క్షణంలో బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీ వైపు మళ్లించారనే విమర్శలున్నాయి.

ఎన్నికల కౌంటింగ్ దగ్గర గట్టి భద్రత ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించడం ధ్యేయంగా అధికారులు, సిబ్బంది గట్టిగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, అన్నారు. సోమవారం రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ హాలు లో పోలీస్ అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగాలని అందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క కృషి ముఖ్యమని ఆయన అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ జరిగే ప్రదేశం పాలమూరు యూనివర్సిటీ నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటిన్ నిర్వహణ జరగాలని సిబ్బందికి తెలియజేశారు. ప్రజలు నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా పూర్తి భద్రతను ఏర్పాటు చేశామని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు వుంటుందని చెప్పారు.కౌంటింగ్ కొరకు 485 మంది సిబ్బందిని నియమించమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్ మహబూబ్‌నగర్ టౌన్ డీఎస్పీ వెంకటేశ్వర్లు డీసీఆర్బి డీఎస్పీ రమణారెడ్డి,నారాయణపేట డీఎస్పీ లింగయ్య డీటీసీ డీఎస్పీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ కు అంతా రెడీ....పకడ్బందీ ఏర్పాట్లు

- రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానానికి కౌంటింగ్ అంతా సిద్ధం చేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు.సోమవారం కౌంటింగ్ జరిగే పాలమూరు ఈ విశ్వవిద్యాలయంలో చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు వారు వెల్లడించారు.మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని,8:30 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ పూర్తి చేసినట్లు వారు తెలిపారు. మే 13వ తేదీన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరిగిందన్నారు. మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీ చేసినట్లు వారు వెల్లడించారు.పార్లమెంట్ పరిధిలో మొత్తం 16,82,470 మంది ఓటర్లు ఉండగా, 1218587 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 72.43 నమోదయింది.. పోలింగ్ పూర్తయిన తర్వాత 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను పాలమూరు యూనివర్సిటీ లోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. ఈ మేరకు పాలమూరు యూనివర్సిటీ లో ఓట్ల లెక్కింపునకు జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ సారథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు సర్వం సిద్ధం చేశారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు వేరువేరుగా ఓట్ల లెక్కింపును నిర్వహించనున్నారు. కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో282 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 21 రౌండ్లు, నారాయణ పేట 270 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్, 20 రౌండ్లు, మహబూబ్ నగర్ లోని 275 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 20 రౌండ్స్ వారీగా ఓట్లను లెక్కించనున్నారు. జడ్చర్ల 274 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 20 రౌండ్స్, దేవరకద్ర 289 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 21 రౌండ్స్, మక్తల్ 284 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 21 రౌండ్స్, షాద్ నగర్ 263 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 19 రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల కోసం సీట్లు కేటాయించారు. లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్తు నిరంతరయంగా ఉండేలా చర్యలు అధికారులు తీసుకుంటున్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు,7 నియోజకవర్గాలకు కౌంటింగ్ సిబ్బందిని నియోజకవర్గంలో వారీగా సైతం అలాట్ చేశారు. దీనికోసం సెకండ్ రాండమైజేషన్ ప్రక్రియను ఆదివారం రిటర్నింగ్ అధికారి జి.రవి.నాయక్ ఆధ్వర్యంలో,సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో నిర్వహించారు.



కౌంటింగ్ సూపర్వైజర్స్ 140 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లు 153 మైక్రోఅబ్జర్వర్లు 145 మందిని రిజర్వు 20 శాతం తో కేటాయించారు. మంగళవారం ఉదయం 6 గంటలకు వీరిని టేబుల్స్ వారీగా కేటాయించనున్నారు. వీరందరికీ ఇప్పటికే ఓట్ల లెక్కింపుపై శిక్షణ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. ఎనిమిదిన్నర గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికల ఫలితాలను రౌండ్ల వారీగా ప్రకటించనున్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు ఫలితాలను ఎన్నికల కమిషన్ వెబ్సైట్ తో పాటు ఎంకోర్ సాఫ్ట్వేర్ లో నమోదు చేయనున్నారు. కేంద్ర బలగాలు,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. .. రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లకు గుర్తింపు కార్డులను అందిస్తున్నారు. గుర్తింపు కార్డులు లేని ఏజెంట్లు, సిబ్బందిని అనుమతించేది లేదని అధికారులు సూచించారు. సోమవారం పాలమూరు యూనివర్సిటీ లో కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తానికి ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.



మహబూబ్‌నగర్‌లో..



క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్
- కరాటే వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చు
- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్
- ముగిసిన కింగ్ షోటోకాన్ వేసవి కరాటే శిక్షణ శిబిరం



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కింగ్ షోటో కాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో జరిగిన 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో కొత్వాల్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. 26 ఏళ్ల నుంచి జహంగీర్ పాషా ఖాద్రీ వేసవిలో ఉచిత కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు.మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల శారీరక దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని, తద్వారా చురుగ్గా,ఆరోగ్యంగాఉండవచ్చని అన్నారు.ఇలాంటి వేసవి కరాటే శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరాటేలో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు చైర్మన్లు సర్టిఫికెట్లు అందజేశారు. శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థుల కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి.ముగింపు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మీరు షోయబ్ అలీ వ్యవహరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాదీ, ప్రధాన కార్యదర్శి జాకీర్ అడ్వకేట్, కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ప్యాట్రన్ లక్ష్మణ్,కోశాధికారి తిరుపతయ్య,కౌన్సిలర్లు ముస్తాక్‌రషీద్, సాదతుల్లా హుస్సేని,జహీర్అఖ్తర్,ఆవేజ్,జఫర్ షా, అక్బర్, మొయిజ్, నాజియ సుల్తానా, వారిస్ పాషా,సీనియర్ కరాటే విద్యార్థులు నేహాఫాతిమా. ఆర్ట్ జమీల్, చాంద్ పాష, తౌహిద్, సాయి ప్రణీత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత తెచ్చుకున్న కాంగ్రెస్

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ :తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత కూడా కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అని ప్రజల రక్షణ కవచంగా పార్టీ ఎప్పుడు కాపాడుకుంటారని తెలిపారు.420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఎందుకు వాటిని అమలు చేయడం లేదో గ్రామాలకి వస్తే కాంగ్రెస్ నేతలని నిలదీయాలని వారు ప్రజలకు సూచించారు. మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం జరిగిందన్నారు. రైతులకు కరెంట్.. పంటకు పెట్టుబడి ఇవ్వడం తో పాటు పండించిన పంట కూడా కొనుగోలు చేశామన్నారు. అనంతరం రెడ్ క్రాస్ అనాథ ఆశ్రమంలో విద్యార్థులకి పండ్లు.. బ్యాగ్ లు పంపిణీ చేశారు . కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్,జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న , మహబూబ్ నగర్ ఎంపీపీ బాలరాజు, మహబూబ్ నగర్ ఎంపీపీ సుధాశ్రీ, మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల్ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, గణేష్ శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గోపాల్ యాదవ్, గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల కూలి రేట్లపై కుదరని ఏకప్రాయం

- చర్చలు వాయిదా

మహబూబ్ నగర్ :ఉమ్మడి జిల్లాలో వివిధ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు రోజువారి కూలి రేట్లపై పరిశ్రమల యజమానులకు కార్మిక సంఘాల నాయకుల మధ్య కుదరని ఏకాభిప్రాయం తో మరోసారి సమావేశమై చర్చించాలని నిర్ణయం తీసుకున్నట్లు కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు.సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ హోటల్లో బీడీ కార్మికుల కూలీ రేటు పెంచాలని బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో కార్మిక సంఘాల నాయకులు చర్చలు జరిపారు.ఇప్పటివరకు ఐదు సార్లు యజమానులతో కార్మిక సంఘాల ప్రతినిధులకు చర్చలు జరిపి వేయి బీడీలకు 230/- రూపాయలు కూలీ, ప్రావిడెంట్ ఫండ్ యాజమాన్యం వాటా 05/-రూపాయలు మొత్తం కలిపి వేయి బీడీలకు 235/- రూపాయలు పెంచడం కొరకు యజమానులు అంగీకరించాలని నాయకులు వెల్లడించారు. గ్రాట్విటీ సమస్య పెండింగ్లో ఉండడం ఆ విషయం కూడా చర్చించాలని కార్మిక సంఘాలు పట్టుబట్టడంతో బీడీ యజమానులు గ్రాటివిటీ గురించి చర్చించడం కొరకు మరో వాయిదాను కోరినట్లు నాయకులు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా అనేక మంది కార్మికులు పనిచేస్తూ చనిపోయారని, చాలామంది కార్మికులు చేతకాక పనిని మానుకున్నారని వాళ్లకు ఇప్పటిదాకా గ్రాట్యూటీ చెల్లించకపోవడం విషాదమని కార్మిక సంఘాలు యజమానుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.గ్రాటివిటీ పెంచే విషయంలో గతం మాదిరిగా యజమానులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కార్మిక సంఘాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు వెల్లడించారు. పెంచిన కొత్త కూలీ ఏప్రిల్ 1నుండి అమలు అవుతాయని నాయకులు తెలిపారు.. ఈ చర్చలో బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం లిసోహెల్, సుధాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వసీమ్, జియా సెట్, కార్మిక సంఘాల నాయకులు సిఐటియు నుండి మహమూద్, వేణుగోపాల్, బుచ్చన్న, ఏఐటీయూసీ నాయకులు మాకం రామ్మోహన్, పి వెంకటేష్, రాబర్ట్ టిఎఫ్‌టి యూ నాయకులు ఎస్ఎం ఖలీల్, పి యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ కార్మిక విభాగం నుండి అబ్రహం, ఎస్ జాన్, పెద్ద బాలరాజు, ఐఎఫ్టియూ నుంచి కే. సూర్యం, దేవధానం .అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే అని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు. నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షత వహించగా లెనినిజం -అనే అంశంపై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ హాజరై ప్రసంగిస్తూ ప్రపంచంలో రష్యా విప్లవం తర్వాత సామాజిక ,ఆర్థిక రంగాల్లో పెను మార్పులు వచ్చాయన్నారు. సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు పెరుగుతూనే ఉన్నాయని తెలిపారు. పెట్టుబడిదారు దేశాల మధ్య కూడా పోటీ పెరిగి మార్కెట్ల కోసం వర్తమాన దేశాలపై మూడో ప్రపంచ దేశాల పైన ఆంక్షలు విధిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రపంచంలో రష్యా విప్లవం 1917లో జయప్రదమైన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు సోషలిస్టు దేశాలుగా మారాయని మనం చూశామని తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ మట్టికరిపించి 15 దేశాల్లో సోషలిస్టు దేశాలుగా ప్రకటించుకున్నాయన్నారు.లెనినిజంమార్క్సిజంలో భాగమేనని, మార్క్స్ సిద్ధాంతాలను లెనిన్ మరింత పరిపుష్టంచేశారని తెలిపారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు, కార్యదర్శివర్గ సభ్యులు పద్మ ,చంద్రకాంత్, నల్లవెల్లి కురుమూర్తి, మోహన్,రాజ్‌కుమార్, ప్రశాంత్ ,భరత్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో నుండి పడి చిన్నారి మృతి

జడ్చర్ల : ఆటోలో నుండి పడి చిన్నారి మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిధిలోని గొల్లపల్లి లో సోమవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ తన కూతురు కుమారులతో కలిసి తన స్వగ్రామమైన తిమ్మాజీపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లింది. సోమవారం తిరుగు ప్రయాణంలో ప్యాసింజర్ ఆటోలో జడ్చర్లకు బయలుదేరింది. వీరు ప్రయాణిస్తున్న ఆటో రాఘవేంద్ర వైన్స్ ముందు సడన్ బ్రేక్ వేయడంతో ఆటోలో నుంచి సాన్విక కిందపడిపోవడం తో తలకు బలమైనగాయం కావడం తో అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ఉన్న సాన్విక తల్లి లక్ష్మి కూతురిని కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించింది సాన్విక చివరికి తల్లి చేతుల్లోనే మరణించింది వేసవి సెలవులు కావడంతో చిన్నారి సాన్విక తన అమ్మమ్మ ఇంట్లో సరదాగా గడుపుతోంది.పాఠశాలలు తెరిచే సమయం కావడంతో స్వగ్రామానికి వెళ్తుండగా దుర్ఘటన జరిగింది. చిన్నారి మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. చిన్నారి సాన్విక మృతికి ఆటో డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలుస్తోంది.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

వెన్నచెర్ల గ్రామంలో ఘటన

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

గ్రామంలోని పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని మృతి చెందిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం వెన్నచెర్ల గ్రామాలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామానికి చెందిన చింతకుంట సుధాకర్ (59) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం గ్రామంలోని పెద్ద చెరువులో చాపల వేటకు వెళ్లాడని, సోమవారం ఉదయం పెద్ద చెరువులో వెతకగా చేపల కోసం వేసిన వల్ల చిక్కుకొని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతునికి. ఐదుగురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారన్నారు. పెద్ద కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు మృతుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించి పోస్టు మర్టన్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి మృతుని కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఈదురు గాలులకు ట్రాక్టర్ పై కూలిన చెట్టు..

ఊరుకొండ : విపరీతమైన ఈదురు గాలులకు ఓ పెద్ద తుమ్మచెట్టు కూలి ట్రాక్టర్ పై పడిన సంఘటన ఊరుకొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత రైతు.. పరిసర వ్యవసాయ పొలాల రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన మేకల ప్రసాద్ తన వ్యవసాయ పొలం వద్ద ట్రాక్టర్ ను, వ్యవసాయ పనిముట్లు తుమ్మ చెట్టు నీడలో ఉంచారు. ఆదివారం రాత్రి ఈదురు గాలులకు కూలిన తుమ్మచెట్టు ఒక్కసారిగా వేళ్లతో సహా కూలిపోయి ఉన్న ట్రాక్టర్ పై పడింది.



సంఘటన స్థలాన్ని పరిశీలించిన..

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జీ. చిన్నారెడ్డి



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపాల్ రాజేందర్‌గౌడ్‌పై కొంతమంది దుండగులు హత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న పట్టణంలో ఇలాంటి అఘాయిత్యాలు జరగడం మంచిదికాదని నిందితులను వెంటనే గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- వ్యవసాయ అధికారి చంద్రమౌళి



నవతెలంగాణ - పెబ్బేరు

పంటలు సాగు చేసే రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి విత్తనాల షాపుల అధికారులను హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర మౌళి ఆధ్వర్యంలో విత్తనాల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకొని షాపు యజమానులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. విత్తనాలమ్మిన తరువాత రైతుల వివరాలను రిజిస్టర్లు తప్పకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, హెడ్ కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో ..

విషసంస్కృతి తెచ్చింది రేవంత్ రెడ్డి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

రాజకీయాలలో విశ్వాసంస్కృతిని తెచ్చింది ప్రస్తుత ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం నాగవరం సమీపంలోని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, బీ ఆర్ ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎం.ఎల్. సీ ఉప ఎన్నికలో నవీన్ రెడ్డి విజయం ప్రజస్వామ వ్యవస్థకు స్ఫూర్తి అని అన్నారు. ఈ ఎన్నికలో బలం లేకున్నా రాజకీయాలలో ప్రలోభాలకు తెరలేపి అభ్యర్థిని నిలిపిన ఘనత రేవంత్ రెడ్డిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓట ములు సహజం అని, అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తాం, బొందపెడతాం అని రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. 25 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం 14 ఏండ్లు పోరాట పటిమ 10 ఏండ్లు అది కారంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ దని, బీ.ఆర్.ఎస్ పార్టీని వందమంది రేవంత్ రెడ్డిలు వచ్చిన ఏమి చేయలేరన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టి హామీలు అమలు చేయాలని కో రారు. కె.సి.ఆర్ చేసిన అభివృద్ధినీ చేరిపివేయాలన్న కుట్రను ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు.జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి తొలగించాలన్నారు.

హత్యలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి..

- పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ హత్యలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని బీ ఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ రాష్ట్ర డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా ప్రాంతాలు జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీపల్లి గ్రామములో బొడ్డు.శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11రోజులు అవుతున్న నేటికీ హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 6నెలల కాలంలో రెండు హత్యలు, ఒక హత్యాయత్నం, దాడులు పెరిగిపోయాయని, పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువయ్యాయని అన్నారు. పేగులు తీసి మెడల వేసుకుంటా, ఇతర పార్టీ నాయకులను బొంద పెడతానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రకటిం చడంతో, ఆయన మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపో తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. నవీన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లకు, పార్టీ శ్రేణు లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజా స్వామ్య యుతంగా పాలన చేయాలని హితవు పలికారు. ఈ సమా వేశంలో బీ ఆరఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, ఎం.పీపీ కృష్ణా నాయక్, జడ్పీ టీసీలు రఘుపతి రెడ్డి, శామ్య నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్య క్షులు పీ.రమేష్ గౌడ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, బాలేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణ య్య, వెంకటయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వద్ద ..

జాతీయ జెండావిష్కరణ



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా నాగవరం పరిధిలోని బీ.ఆర్.ఎస్ జిల్లా కార్యాలయం ఎదుట సోమ వారం జాతీయ జెండాను ఆవిష్క రించారు. జాతీయ జెండాను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ జండాను ప్రవీణ్ కుమార్ ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అంశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర, వనపర్తి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీలో చేర్పించండి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని ఎర్గట్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో అర్హులైన పిల్లలను చేర్పించాలనిఅంగన్వాడీ టీచర్ సావిత్రిబాయి కోరారు. సోమవారం మండలంలోని ఎర్గట్‌పల్లి గ్రామ అంగన్వాడీ సెంటర్‌లో నలుగురు చిన్నారులను చేరినట్లు తెలిపారు.చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలో చిన్నారులను అంగన్వాడీ సెంటర్‌లో చేర్పించే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు.

పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ గౌడ్ మాతృ మూర్తి కేశమ్మఅనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్ , వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

ధరూర్ మండలంలోని చింతారెవుల గ్రామంలో సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ తల్లి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంబడి కాంగ్రెస్‌నాయకులు వెంకటేష్, సూరి, నల్లారెడ్డి, లక్ష్మన్న, చింతరేవుల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం : కలెక్టర్





నవతెలంగాణ - వనపర్తి

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి జూన్ 4న జరిగే నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధిచిన ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నాగర్ కర్నూలు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోకవర్గానికి సంబంధించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల లెక్కింపు కేంద్రాలను నాగర్ కర్నూల్ జిల్లాలోని నెల్లి కొండ మార్కెట్ యార్డ్ గోదాముల్లో ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంలో కలెక్టర్ ఏర్పా ట్లను పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక వసతులు ఇతర ఏర్పాట్లను పరిశీ లిం చారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపుకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంబడి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నగేష్, తహశీల్దార్లు రమేష్‌రెడ్డి, కిషన్‌నాయక్, ఆర్.పాండు ఉన్నారు.

ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని వినతి



నవతెలంగాణ - ఆత్మకూరు

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ జయమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. మండల, గ్రామాలలో 2024 ఖరీఫ్ సీజన్ కు రైతుల సిద్ధమవుతున్నారు కానీ విత్తనాలు జనుము, జీలుగ విత్తనాలు మాత్రమే ప్రభుత్వం పంపిణీ సిద్ధం చేసింది. వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు, మినీ ట్రాక్టర్ సబ్సిడీతో ఇవ్వాలని, దళిత, గిరిజన ,చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలోనే స్వామినాథన్ కమిషన్ సిఫార్సును అమలు చేసి రెండింతల ఆదాయం తెచ్చి పెడ తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సర్వరోగ నివారిని మాదిరి రైతుబంధును చూపించి రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. కేవలం బ్యాంకుల నుంచి అప్పులు తీసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా పథకాన్ని వర్తింపజేశారని, కేంద్ర ప్రభుత్వం పసల్ బీమా అందరికీ అని చెప్పి, కొందరికి మాత్రమే వర్తింప చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా పంటల బీమా పథకాన్ని దాని ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రకృతి వైపరీత్యాలకు వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం ఇస్తామన్నా పదివేల రూపాయల చొప్పున డబ్బులను ఇప్పటికీ ఇవ్వలేదని ,ప్రభుత్వం నష్టపోయిన అన్ని పంటలకు ఎకరాకు రూ.25వేల చొప్పున ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అదేవిధంగా మేలు రకమైన విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న ,ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటన్న, వాసారెడ్డి, నాగేష్ ,వెంకటేష్ ,వెంకటన్న, మండల నాయకులు నారాయణరెడ్డి ,చిన్న హనుమంతు, జంగం రాములు తదితరులు పాల్గొన్నారు.

భూ కౌలుదారు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు



నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలోని భూకవులు దారు రైతులకు ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు అందజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా రెవెన్యూ పరిపాలన అధికారి ఏఓకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భూస్వా ములు, ధనిక రైతుల దగ్గర పట్టా భూములను భూమిలేని పేదలు నేడు ప్రతి గ్రామంలో వందలాది ఎకరాలను వందమంది పైబడి కౌలు రైతులు ఎకరాకు 15 వేల నుంచి 40 వేల వరకు కౌలుకు భూమిని తీసుకునే సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ కౌలు రైతులకు 2011 చట్టమున్నా, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచడం లేదన్నారు. ప్రతి గ్రామంలో కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాల న్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టాలు జరిగినా, ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి నష్ట పరిహారాన్ని కౌలురైతుకే ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ బ్యాంకుల ద్వారా పంట రుణాలను ఇవ్వాలన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తానన్న పథకాన్ని పట్టా రైతుతో సంబంధం లేకుండా కౌలు రైతుకే నేరుగా ఇవ్వాలని కోరారు. కౌలు బంధు కింద రాష్ట్ర ప్రభు త్వం చేసిన వాగ్దానం ప్రకారంగా పట్టా దారు రైతు బంధు మాదిరిగానే ఎకరాకు రూ.15 వేల ఇవ్వాలన్నారు. కాబట్టి 2011 కౌలుదారి చట్టాన్ని అమలుపరిచి, జిల్లా వ్యాప్తంగా ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డు లు ఇచ్చి, కౌలు రైతులను ఆదుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు ఎం పరమేశ్వర్, వి వెంకటేశ్వర్లు, జి. నరసింహ పాల్గొన్నారు.

వెయ్యి బీడీలకు రూ.230ల పెంపు

- ఏప్రిల్ నుంచి పెంచిన బీడీ కూలి రేట్ల అమలు, బీడీ కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో సఫలం



అమరచింత : బీడీ కార్మికులకు బీడీ కూలి రేట్ల పెంపుదల ఒప్పందం సోమవారం మహబూబ్ నగర్ లోని సింధూ హోటల్‌లో బీడీ యాజమాన్యం, బీడీ కార్మిక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలమైనట్లు జేఏసీ కన్వీనర్లు మహమూద్, కె సూర్యంలు తెలిపారు. బీడీ యాజమాన్యం ఎస్. సుధాకర్ రెడ్డి, సో హెల్ సేట్, విష్ణువర్ధన్ రెడ్డి, వసీం సెట్, జియా సెట్ లు పాల్గొని బీడీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు మహమూద్, కే సూర్యం, జేఎస్ దేవ దానం, పీ. అరుణ్ కుమార్, వేణుగోపాల్, బుచ్చన్న, రాబర్ట్, రామ్మోహన్, వెంకటేష్, దాసు, అబ్రహం, ఖలీల్, యాదగిరి లు ఐదవ దఫా చర్చలలో పాల్గొని రేట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. 1000 బీడీల గాను 250 రూపాయలు యాజ మాన్యం ఒప్పుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా యాజ మాన్యం ప్రావిడెంట్ ఫండ్ వాటా కింద ?5 బీడీ కార్మికులకు ఇచ్చేటట్లు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి బీడి కూలి రేట్ల పెంపుదల అమలవుతుందని తెలిపారు. బీడీ కూలి రేట్ల పెంపుదల విషయంలో యాజమాన్యం సాను కూలంగా ఒప్పందం చేసుకున్నందుకు బీడీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని మన్నాపురం గ్రామాల్లో మాజీ సర్పంచ్ మహబూబ్ తమ్ముడు, మల్దకల్ మండ లం కేంద్రంలో మాజీ సర్పంచ్ యాకోబ్ తమ్ముడి కుమారుడు వివాహం వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ విజయ్, బీఆర్ఎస్ నాయకులు హను మంతు నాయుడు, దశల్లి, నవీన్ రెడ్డి , డీ.వై రామన్న, నరేందర్, మధు నాయకి, ప్రభాకర్, తిమ్మరాజు,పరశురాముడు, బద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ

నవతెలంగాణ -మదనాపురం

గ్రామీణ యువతకు,యువ రైతులకు సేంద్రియ వ్యవసాయం సాగుపై 25 రోజుల వ్యవసాయ నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడారు. జూన్ రెండవ వారం నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు కనీసం ఆరవ తరగతి చదివి, 16సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు వయసు ఉండా లన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి సదుపాయాలు ఉన్నట్లు సూచించారు. జూన్ తొమ్మిదవ తేది లోపు పాస్ పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డ్, చదివిన ధ్రువపత్రాలను అప్లికేషన్ జత చేసి కేవీకే మదనాపురంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సేంద్రియ,ప్రకృతి,సుస్థిర వ్యవసాయం,సాగు పద్ధతులు భూసార సంరక్షణ పద్ధతులు పచ్చిరొట్ట,జీవన ఎరువులు మార్కెటింగ్ అంశాలపై శిక్షణ ఇచ్చి క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ వార్డుల్లో ఆది, సోమ వారాల్లో అనారోగ్య కారణాలతో మృత్యువాత పడిన బాధిత కుటుంబాలకు మేఘన అభయ హస్తం పేరుతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 19వ వార్డు గాంధీనగర్‌కు చెందిన చాకలి రాజశేఖర్, ఐదో వార్డు ఇందిరా కాలనీకి చెందిన గంధం కురుమయ్య, 22వ వార్డుకు చెందిన చీర్ల బాలేశ్వరమ్మ, ఎనిమిదవ వార్డు పీర్లగుట్టకు చెందిన కదిరే శ్రీనివాసులు వివిధ కారణాలతో మృత్యువాత పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి ఆయా వార్డుల కౌన్సిలర్లు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, బి. వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం సాగర్ తదితరులు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 5000ల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ అనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, టీపీసీసీ వనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారాపోగు వెంకటేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పితృ వియోగం

- పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కురుమూర్తి దేవస్థాన కమిటి మాజీ చైర్మన్ జనుంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పితృ వియోగం కలిగింది. ఆదివారం రాత్రి ఆయన తండ్రి జనుంపల్లి మధుసూదన్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మదనాపురం మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్ను వెంకట్ నారాయణ సోమ వారం మండల నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరా మర్శించి మధు సూదన్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనం తరం కుటుంబ సభ్యులకు ఓదా ర్చారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ సోదరుడు భాస్కర్ రెడ్డి మండల నాయకులతో కలిసి భౌతిక కాయా నికి పూల మాలతో నివాళి అర్పిం చారు. వీరి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వేమన్న, మం డల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, విశ్రాంత అధ్యాపకులు కారెడ్డి రవీం దర్ రెడ్డి,ఓబిసి మం డల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర, నాయకులు సత్యశీల రెడ్డి, మణి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జూన్ 04, 2024 | www.navatelangana.com

అంబులెన్స్‌లోనే ప్రసావం



నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలంలోని జాజాల గ్రామానికి చెందిన రేణుక పురిటి నొప్పిలతో బాధపడుతుండగా 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని రేణుకను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో అంబులెన్స్ లోనే ప్రసవం జరిగిందని అంబులెన్స్ సిబ్బంది మల్లయ్య పైలెట్ శ్రీశైలం తెలిపారు. అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగానే వచ్చి మాకు సహకరించి నందుకు అంబులెన్స్ సిబ్బందికి రేణుక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నార్మల్ డెలివరీ తో ఆడబిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ - నాగర్ కర్నూల్ రూరల్

రోడ్డు ప్రమాదంలో మరణించిన నాగర్ కర్నూలు మండలం గుడిపల్లి గ్రామానికి చెందిన యువ కార్యకర్త గువ్వల రమేష్ తల్లిదండ్రులకు పార్టీ ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.మండలంలోని గుడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్త గువ్వల రమేష్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కొడుకుని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అండగా నిలిచారు. గువ్వల రమేష్ బీఆర్ఎస్ పార్టీలో ముందే సభ్యత్వం పొందడంతో అతనికి పార్టీ ప్రమాద బీమా పథకం కింద రూ. (2,00,000/-) రెండు లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి, అతని తల్లిదండ్రులు గువ్వల పర్వతాలు, శారదలకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే.. పార్టీల మనుగడ పార్టీ కార్యకర్తల మీద ఆధారపడి ఉంటుందని, ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకు లేని విధంగా బీమా సదుపాయం కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

5,6,7 తేదీలలో సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవ తెలంగాణ -కందనూలు



సీపీఐ(ఎం) జిల్లా రాజకీయా శిక్షణ తరగతులు జూన్ నెల 5,6,7 తేదీలలో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా వర్గం పర్వతాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు శాఖా కార్యదర్శులు,మండల, జిల్లా నాయకులూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించడంలో విఫలం

నవతెలంగాణ - బల్మూరు

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బల్మూరు మండల జేఏసీ నాయకులు తమటం విజయకృష్ణ పాతుకుల సురేష్, పాతుకుల గణేష్, బోటుక హుస్సేన్ ఒక ప్రకటనలో ఆరోపించారు. మండలంలో మలిదశ ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి అరెస్టులు కేసుల వరకు అయ్యామని పేర్కొన్నారు. అర్హులైన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇందుకు చొరవ చూపాలని కోరారు. జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో తెలంగాణ ఉద్యమ సమయంలో సంబంధం లేని కొందరిని ఉద్యమకారులంటూ సన్మానం చేశారన్నారు. అసలైన వారిని ఎందరినో మరిచారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో నిజమైన ఉద్యమ కారులను గుర్తించని విధంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిజమైన పోరాటాలు చేసిన వారిని గుర్తించలేదేమోనని ఆ ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. ఉద్యమాల్లో పాల్గొన్న వారికి కేసులు మినహాయించి వారికి ప్రభుత్వం చేయూత అందించాలని డిమాండ్ చేస్తూ మరోసారి తాము ప్రభుత్వానికి తెలిసేలా మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆ ప్రకటనలో హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ స్థాయిలో మరియు మండలాలు గ్రామాల స్థాయిలో ఉద్యమకారులను గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వపరంగా వచ్చే సహాయ సహకారాలను అందించాలని కోరారు.

ప్రతి డీలరు తమ లైసెన్సులు కనపడే విధంగా అంటించాలి

- జిల్లా సహాయ వ్యవసాయం సంచాలకులు పూర్ణచందర్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రతి ఒక్క డీలరు తమ లైసెన్సులు కనపడే విధంగా షాపులో అంటించాలని జిల్లా సహాయ వ్యవసాయం సంచాలకులు బి పూర్ణచందర్ రెడ్డి విత్తన ఎరువుల పురుగు మందుల దుకాణాల యజమానులకు ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న విత్తన ఎరువుల పురుగుమందుల ఏడు దుకాణాలను జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి వచ్చిన సహాయ వ్యవసాయ సంచాలకులు బి పూర్ణచందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు తమ లైసెన్సులు కాలపరిమితిని చెక్ చేసుకోవాలి లైసెన్స్ లు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలి అలాగే వారికి వచ్చిన విత్తనాలు పురుగు మందులు ఎక్కడినుండి వచ్చాయని సంబంధిత కంపెనీ యొక్క పిసి లైసెన్సులు ఉంచుకోవాలని ఆదేశించారు. తప్పనిసరిగా పిసీ లో ఉన్న విత్తనాలు పురుగు మందులు మాత్రమే విక్రయించాలి. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అలాగే స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని అన్నారు. అలాగే రైతు వారీగా వివరాలను ఫార్మర్ రిజిస్టర్ లో పొందుపరచాలి. ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విత్తనాలు, ఎరువులుగాని విక్రయిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఉన్నారు.

వేణుగోపాల్ రెడ్డి చిరస్మరణీయులు

నవతెలంగాణ- కందనూలు

నేషనల్ హై స్కూల్ యాజమాన్యం సిబ్బంది సోమవారం ఉదయం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆర్. వేణుగోపాల్ రెడ్డి సంతాప సభలో జాతీయ విద్యా సంఘం ఉపాధ్యక్షులు ఎం.ఎ. హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ నిరాడంబర నిస్వార్థ వ్యక్తిగా ఆర్.వేణుగోపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని అన్నారు ఈ సమావేశంలో ముందుగా వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి పలువురు వక్తలు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు పి. మహేంద్రనాథ్, పార్స్లాలకు తోడుగా నిలిచి పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన వ్యక్తి వేణుగోపాల్ రెడ్డి అని అన్నారు. 1954 సంవత్సరం నుండి 2014 వరకు సుమారు ఐదు దశాబ్దాలుగా పాఠశాలలో ప్రిన్సిపాల్ గా, కరస్పాండెంట్‌గా, జాతీయ విద్యా సంఘ అధ్యక్షులుగా విశిష్ట సేవలు అందించిన వహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పాఠశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వారితో తమకు గల అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. డిప్యూటీ తహసిల్దార్ వంటి ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ, వదిలేసి విద్యారంగాన్ని ఎంచుకొని ఎందరో బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో వెలుగులు నింపిన మహనీయుడు అని వారు అన్నారు. ప్రకృతి ఆరాధ్యునిగా జీవనశైలిని కొనసాగించిన ఆదర్శప్రాయుడని వేణుగోపాల్ రెడ్డిని కొనియాడారు.సమావేశంలో సభా నిర్వాహకులుగా పాఠశాల కరస్పాం డెంట్ అబ్దుల్లా ఖాన్ వ్యవహరించగా సంఘ సభ్యులు జీవి సుబ్బారావు, పి. మునీంద్రనాథ్, డాక్టర్ నూర్జహాన్, వంకేశ్వరం లక్ష్మయ్య, సోమిశెట్టి శ్రీధర్, సాయిబాబుతో పాటు పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, సుందరాచారి, విజయమ్మ పాఠశాల పూర్వ విద్యార్థులు వార్డెన్ చెన్నయ్య, బాలస్వామి, తీగల బాలస్వామి,ఆత్మానందం, కవి దేవదానం, శాంతమ్మ, మాజీ జడ్పిటిసి మణెమ్మ, ఐద్వా నాయకురాలు గీత, వి.నిరంజన్, శరత్ బాబు, ఆర్ శ్రీనివాసులు,ఐటీఐప్రిన్సిపాల్ షేమియుల్లా ఖాన్, పాఠశాల ప్రధానో పాధ్యా యులు బి.రవి, ఉపాధ్యాయులు వహీద్ ఖాన్, ఆర్.సత్యం, జి.మురళీధర్, విశ్వేశ్వరయ్య, బి. అరుణ,చంద్రశేఖర్, విశ్రాంత ఉద్యోగులు రామచంద్రారెడ్డి, భగవంత్ రెడ్డి, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేణుగోపాల్, భూత్పూర్ కృష్ణయ్య గుడిపల్లి నిరంజన్, దొడ్ల నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కౌంటింగ్ ప్రక్రియ కు ఏర్పాట్లు పూర్తి

- 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు,
- ఆ తర్వాత 8:30 గంటలకు ఈవీఎంలో నమోదైన ఓట్ల కౌంటింగ్,
- కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్,
- నాగర్ కర్నూల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్





నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రమైన నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాటును పరిశీలించారు. సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ, పార్లమెంటు నియోజకవర్గంలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 16 టేబుళ్ళు, అల్లంపూర్, కల్వకుర్తి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ ను సందర్శించారు. ఆయా కౌంటింగ్ హాళ్లలో టేబుళ్లు, బారికేడ్లు, సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని, ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన వారికి పాసులు అందించాలని, పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించాలని సూచించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను సరిచేసుకోవాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు. ఎలాంటి అపశ్రుతులు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

ప్రియాంక హాస్పిటల్ లైసెన్సు రద్దు చేయాలి

- ఎర్రోళ్ల పద్మ కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణంలో పేద ప్రజలు గర్భిణీ స్త్రీల జీవితాలతో చెలగాటమాడుకుంటున్న ప్రియాంక హాస్పిటల్ లైసెన్సు రద్దు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రియాంక హాస్పిటల్ అవసరం ఉన్నా లేకున్నా ఆపరేషన్లు చేస్తున్నారని వేలకు వేలు ఫీజు వసూలు చేస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని దీని వెంటనే డాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లా కేంద్రంలో మరికొన్ని హాస్పిటల్స్ రాఘవేందర్ హాస్పిటల్ ..సత్య సాయి హాస్పిటల్ ..గాయత్రి హాస్పిటల్ .శివ నర్సింగ్ హోం హాస్పిటల్ .మరికొన్ని హాస్పిటల్ లో డబ్బే ముఖ్యమని డాక్టర్లు ఇష్టం సారంగా డబ్బులు వసూలు చేస్తూ హాస్పిటల్ ది డాక్టర్లు ఫీజు నియంత్రణ చేసే విధంగా చూడాలని అధికారులను కోరారు పేద ప్రజల ఆసరా చేసుకొని అనవసరంగా టెస్టులు చేస్తూ ఆపరేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. గర్భిణీ స్త్రీ మరణించిన ఎర్రోళ్ల పద్మ కుటుంబానికి 10 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి తరలించడం దుర్మార్గమన్నారు. హాస్పిటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తారని ఎవరైనా అడగడానికి వెళితే వారిపై కేసులు పెట్టే ప్రయత్నం హాస్పిటల్ యజమాన్యం బెదిరిస్తారన్నారు. హాస్పిటల్లో కనీస వసతులు కూడా లేవని అన్నారు జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి లైసెన్సు రద్దు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి ,హుస్సేన్ , రాములు కృష్ణ చంద్రయ్య, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా స్త్రీనిధి రుణాల మంజూరు



నవతెలంగాణ- బిజినేపల్లి

మహిళా సమాఖ్యలు,ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు అందచేస్తున్న అత్యవసర మరియు జీవనోపాధి రుణాలు పారదర్శకంగా అందించేందుకు పూర్తి చర్యలు చేపడుతున్నట్లు స్త్రీ నిధి మేనేజర్ పలుస విక్రమ్ కుమార్ తెలిపారు. సోమవారం బిజినేపల్లి మండల పరిధి లోని గంగారం గ్రామంలో గంగారం గ్రామ ఐక్యసంఘం నందు హెచ్.ఆర్ ఏపీయం అమ్మ అనిల్ కుమార్ తో కలిసి సంఘం సభ్యుల ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఈ2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా సంఘ సభ్యులకు బిజినేపల్లి మండల పరిధి లో 5 కోట్ల67లక్షలు ఋణంగా మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఆధార్ ఆధారిత ధృవీకరణ ద్వారా ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ పూర్తి చేసి,అర్హులైన సభ్యులకు ఋణం మంజూరు చేయనున్నట్టు తెలిపారు. సభ్యులు స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను వృద్ధి చేసుకోవాలని,సమిష్టి బాధ్యతతో క్రమం తప్పని చెల్లింపులు జరుపుతూ వడ్డీలేని రుణాలకు అర్హత కలిగి ఉండాలని సూచించారు.అన్ని గ్రామ సంఘాల పరిధి లో ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ వేగవంతం చేసి సభ్యులకు సకాలంలో రుణాలు మంజూరు జరిగేలా క్షేత్ర స్థాయి సిబ్బందితో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో సీసీ ప్రశాంత్,వివోఏ ప్రమీలమ్మ,మహిళ లీడర్ లు,మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులలో.. రోగుల నిలువు దోపిడి..!

- ధనార్జనే ధ్యేయంగా ముందుకు.. విలువలకు తిలోదకాలు
- వచ్చి రాణి వైద్యం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం
- కొరబడిన వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణ..
- మామూళ్ల మత్తులో వైద్య ఆరోగ్యశాఖ

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ప్రైవేట్ ఆస్పత్రులలో రోగులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆస్పత్రి యాజమాన్యం ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతూ, వచ్చి రాని వైద్యం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇంత జరుగుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఏం చేస్తున్నారు అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు అధికారులు హడావిడి చేసి ఆసుపత్రి పై చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు తప్ప మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రి యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆసుపత్రిలో నిండు గర్భిణి పద్మ వైద్యం వికటించి మృతి చెందిన సంఘటన జిల్లాలో ఆదివారం కలకలం రేపింది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే నిండు గర్భిణి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనలకు దిగారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒకచోట జరుగుతున్నాయి. కొన్ని సంఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ మరికొన్ని సంఘటనలు వెలుగులోకి రానివ్వడం లేదు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో స్పందించిన డిఎంహెచ్వో సుధాకర్ లాల్ వెంటనే ప్రియాంక ఆసుపత్రిని సీజ్ చేసి చేతులు దులుపుకున్నారు. నిండు గర్భిణీ పద్మ మరణానికి బాధ్యులు ఎవరు అనేది అంతు చిక్కడం లేదు జిల్లా అధికారులు సక్రమంగా ఉంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతాయా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిల జిల్లా అధికారుల పర్యవేక్షణ సక్రమంగా ఉంటే ఇలాంటి సంఘటనలకు ఆస్కారం ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. జిల్లాలో పనిచేస్తున్న పలువురు వైద్యశాఖ అధికారులు జిల్లా స్థాయి అధికారులతో మెరుగైన సంబంధాలు ఏర్పాటు చేసుకొని వారు నిర్వహిస్తున్న విధులను గాలికి వదిలి వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కల్వకుర్తి పట్టణంలో సైతం గత కొంతకాలంగా పలు ప్రైవేటు ఆసుపత్రులలో అనేక సంఘటనలు జరుగుతున్నాయి. ఎన్ని సంఘటనలు జరిగిన ఇప్పటివరకు ఆసుపత్రులపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కల్వకుర్తిలో పలువురు ఆర్ఎంపీ డాక్టర్లు సైతం వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆర్.ఎం.పి డాక్టర్ల వద్ద సైతం కొంతమంది అధికారులు ప్రతినెల ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఈ విషయంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి వైద్య శాఖలో ఉన్న అవినీతి తిమింగలాల భరతం పట్టాలని కోరుతున్నారు.

ఏళ్ల తరబడి జిల్లాలో పాతుకుపోయిన అధికారులు

నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా స్థాయి అధికారులు ఏళ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహించడం వల్ల జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. కొంతమంది జిల్లా స్థాయి అధికారులు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం వద్ద నెల మామూలు అందుకొని ఏ సంఘటన జరిగిన చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న పలువురు అధికారులు గత ఎనిమిది ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వహించడం వల్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని విమర్శలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ఒకే పదవిలో విధులు నిర్వహించే అధికారులను జిల్లా నుంచి బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు.

టీఎస్ పాలీసెట్ లో కేకే రెడ్డి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన కేకేరెడ్డి పాఠశాల విద్యార్థులు టీఎస్ పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి 11 సీట్లు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, అకాడమిక్ అడ్వైజర్ కే రఘురాం రెడ్డి లు సోమవారం తెలిపారు. సీట్లు పొందిన ఎం మనోహర్ రెడ్డి, ఏ సాయి చరణ్, జి అశ్వంత్ ,కే వర్షిత, కే నిశ్వంత్, కే నరసింహారెడ్డి, కే వరుణ్ సాయి, సిరి,ఎం తేజ,అఖిల, ఆర్ సాహితి విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపల్ బాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ



నవతెలంగాణ-తెలకపల్లి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఆయా పాఠశాలల్లో పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ) కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం నందు తెల్కపల్లి, లింగాల మండలాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లకు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం పాఠశాలలో మౌలిక వసతులు కిటికీలు, తలుపులు, విద్యుత్ సౌకర్యం వంటి పనులను పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు సిద్ధంగా ఉండాలని మహిళా సంఘాల సభ్యులకు ఎంఈఓ సూచించారు.కార్యక్రమంలో లింగాల ఎంపీడీవో ఏ ఆంజనేయులు, తెలకపల్లి ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీఓ కర్ణ, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, మండల విద్యాధికారి చంద్రుడు, మండల నోడల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్,మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షలో పాలెం విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ- బిజినేపల్లి



జిల్లా పరిషత్ పాఠశాల పాలెం విద్యార్థికి పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షా ఫలితాలలో అగ్రికల్చర్ విభాగంలో 938 రాష్ట్రస్థాయి ర్యాంకు ఇంజ నీరింగ్ విభాగంలో 1267 రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. గుడ్ల నర్వ గ్రా మానికి చెందిన ఈ అమ్మాయి 10వ పరీక్ష ఫలి తాల్లో కూడా 9.7జిపిఏ సాధించింది .పాలి టెక్నిక్ ఎంట్రన్స్ లో ప్రతిభ చాటడం పట్ల మం డల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ప్రధానో పాధ్యా యులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు చంద్ర మోహన్ రెడ్డి గాయత్రి , రాజు ,పూర్ణ ,చంద్రకళ ,అభినందించారు. 2022 పాలిసెట్ ఫలితాల్లో కూడా పాలెం విద్యార్థి పి అనిల్ కుమార్ రాష్ట్రస్థాయి112 వ ర్యాంకు సాధించాడు.

కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి (10) పది ఏళ్లు సంపూర్ణం అయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అమరులకు నివాళులర్పించి పార్టీ, జాతీయ జెండాలను మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రమేష్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ- తాడూరు



మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తాడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్త ఎర్రోళ్ల మహేందర్ భార్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి నేనున్నా నంటూ భరోసా కల్పించారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని కుటుంబానికి హామీ ఇచ్చారు ఆయన వెంట మాసన్న బాలకృష్ణ, లక్ష్మయ్య ఎర్రోళ్ల రాజు బంగరోళ్ల భీమయ్య మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు శ్రీశైలం గౌడ్ తదితరులు ఉన్నారు.

తాడూర్ : తాడూరు మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ఎర్రోళ్ల రమేష్ కు ఇటీవల పెరాలసిస్ రావడంతో మంచానికే పరిమితమైన రమేష్‌ను పరామర్శించి 5000 ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. అదేవిధంగా హాస్పిటల్ ఖర్చులు సహాయం చేస్తానని హామీనిచ్చారు. అదే విధంగా తమ కుమారు కిలో హాస్టల్లో సీటు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈయన వెంట ఈ గడ్డం మాసన్న ,బాలగౌడు, బాలకృష్ణ ,లక్ష్మయ్య, దేవయ్య రాజు, భీమయ్య ,తదితరులు ఉన్నారు.

మైబూస్ కుటుంబానికి అండగా ఉంటాం : మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని నంది వడ్డేమన్ గ్రామానికీ చెందిన కుమ్మరి మైబూస్ కుటుంబానికి వారి ఇంటికి వెళ్ళి 2 లక్షల చెకును మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ అందజేశారు.నంది వడ్డేమన్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కుమ్మరి మైబూస్ ఇటీవల ప్రమాదవశాస్తు చెరువులో పడి మరణించడంతో ఆ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అండగా నిలిచారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిందర్ రెడ్డి వట్టెం ఎంపిటిసి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుంటను తలపిస్తున్న..
పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణ

నవతెలంగాణ - జోగులంబ గద్వాల



సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి జిల్లా కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయం ఆవరణలో వర్షపు నీరు భారీగా వచ్చి చేరింది. దీంతో దాదాపు మోకాలు లోతు నీరు నిలువడంతో కార్యాల యంకు వెళ్లే అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.

లా గ్రాడ్యుయేట్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు "లా గ్రాడ్యుయేట్" చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఉన్న ఎస్సీ గ్రాడ్యుయేషన్ అందరికీ శాచురేషన్ పద్ధతిలోలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7 నుంచి జూలై 6-2024 వరకు tsepass.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక 15-07-2024, ఎంపికైనవారికి నెలకు రూ. 3వేల చొప్పున మూడు సంవత్సరాలు ఇవ్వనున్నట్లు, డిజిటల్ బుక్స్, కంప్యూటర్, ఫర్నిచర్ ,లాయర్ డ్రెస్ కోసం రూ.50 వేలు పెంచి ఒకేసారి మంజూరు చేయనున్నట్లు ,బార్ కౌన్సిల్ వసూలు చేసే వాస్తవ రేటు ఇవ్వనున్నట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అర్హత గల షెడ్యూల్డ్ కులాలకు చెందిన లా గ్రాడ్యుయేట్లకు "అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్" లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 2 అసెంబ్లీ సెగ్మెంట్లు గద్వాల, అలంపూర్ పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాములో ఓట్ల లెక్కింపు నిర్వహి స్తున్నామన్నారు. మంగళవారం ఉదయం 8:00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారం భించేందుకు వీలుగా కౌంటింగ్ సిబ్బందికి అన్నివిధాలుగా సన్నద్ధం చేశా మన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఇప్పటికే పలు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పిం చామని అన్నారు.ఎలాంటి పొరపాట్లు, గందర గోళానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం కూడా ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలైన ఓట్ల లెక్కింపు కోసం గద్వాల సెగ్మెంట్ కు 16, అలంపూర్ అసెంబ్లీ సెగ్మెం ట్ కు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు.

18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని, మధ్యాహ్నం 3.00 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా పక్కాగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలి పారు. జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో రాంచందర్, గద్వాల్, అలంపూర్ తహసీల్దార్లు ఎన్నికల విభాగం తహసీల్దార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీలేని సమాజ నిర్మాణానికి పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ - నారాయణపేట

భారతదేశంలో దోపిడీ లేని సమాజం కోసమే కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ వెల్లడించారు. నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ఆది, సోమ వారం రెండు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరై ప్రసంగించారు. పీడితుల పీడకుల మధ్య జరుగుతున్న పోరాటమే ప్రపంచ చరిత్ర అని ఏనాడో మార్క్స్ మహా మేధావి విశదీకరించారన్నారు. వర్గ పోరాటం ద్వారానే సమసమాజం స్థాపించబడుతుందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు భూపాల్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, రాష్ట్ర నాయకులు వెంకట్రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామా రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోపాల్, బాల్‌రావమ్, ఆంజనేయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్దీ ఉత్సవాల..
ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవ దశాబ్ది ఉత్సవాల వేడుకల సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా, పార్టీ జెండాను ఎగరవేశారు. ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి పిలుపుమేరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ 14 ఏళ్లు కొట్లాడి తొలి మలిదశ ఉద్యమంతో నిజం చేసి 10 ఏళ్ల పాలనతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్న నేపథ్యంలో కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రపం చంలోని తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. తెలంగాణ దశాబ్దీ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రజా ప్రతి నిధులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సాధించిన సంక్షేమ పథకాలు, బంగారు తెలంగాణ కోసం కేసీఆర్ కృషి చేసిన ప్రజలకు వివరిం చనున్నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు లకు రైతు బీమా , రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంటు , సబ్సిడీపై ఫర్టిలైజర్, రైతు వేదిక, వరి కొనుగోళ్ల సెంటర్ ఏర్పాటు చేసి కొత్త వ్యవసాయ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసపూరితమైన మాటలు చెప్పి అధికారం చేపట్టిందని ఆరోపించారు. ఆరు నెలలైన ఎలాంటి హామీలను అమలు చేయలేకపోతున్నదని విమర్శి ంచారు. మరోసారి తెలంగాణలో పాలమూరు జిల్లాలలో 60 ఏళ్ల కిందట పాలన మళ్లీ వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. కరెంట్ , నీటి కష్టాలు మళ్లీ వలస వెళ్లే పరిస్థితి వస్తుందని పేర్కొ న్నారు. త్వరలోనే జరగబోయే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. అదేవిధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి ని గెలిపించినందుకు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి సన్మానం..



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి భారీ మెజా ర్టీతో గెలుపొందారు. ఎమ్మెల్సీగా గెలుపొంది మొట్టమొదటిసారిగా గద్వాలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ ఆర్. విజయ్ కుమార్ ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు..



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ విజయం సాధించిన స్వాతి నవీన్ కుమార్ రెడ్డి , గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్సీ గెలుపు కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీ ఫాం ఇచ్చిన రోజు నుంచి పోలింగ్ రోజు ఫలితాలు వెలువడేదాకా వెన్నంటి ఉండి తన విజయానికి పూర్తి బాధ్యత స్వీకరించి గెలుపు కోసం కృషి చేసినందుకు ఎమ్మెల్యేకి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయకుమార్ , ఎంపీటీసీ దవులన్న , మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. మొత్తం 4 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరిం చుకో వాలని ఫిర్యాదుదారులకు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వెంటనే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్లో సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ నిరంతరం పని చేస్తుం దని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచి ంచారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగు తున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.

బిల్లులు మంజూరు చేయాలి : ఐఎఫ్‌టీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులో తెలంగాణ ప్రగతిశీల భవన , తదితర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న డెలివరీ, డెత్, మ్యారేజ్ గిఫ్ట్‌కు దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణం కార్మికులకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని కలెక్టర్ కార్యాల యంలో ఏవో నర్సింగరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ, తదితర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బీ.నరసింహ మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ పథకం ద్వారా వచ్చే డబ్బుల కోసం దరఖాస్తు చేసుకొని మూడు నాలుగు సంవత్సరాలు గడుస్తున్న అధికారులు మంజూరు చేయకుండా కార్మికులను చెప్పులు అరిగేలా లేబర్ ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు గుర్తింపు కార్డులు పొంది డెలివరీ, మ్యారేజ్, డెత్ అప్లికేషన్ చేసుకొని ఉన్న అనేక కారణాలతో పెండింగ్లో ఉంచి సంవత్సరం రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత డీసీఎల్ కార్మికులను పిలుసుకొని ఎంక్వయిరీ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మీరు భవన నిర్మాణ కార్మికులు కాదు.. వ్యవసాయ కూలీలని దరఖాస్తులను పెండింగ్‌లోపెడుతున్నారని వాపోయారు. దరఖాస్తు చేసుకున్నప్పుడు విచారణ చేసి ఏ ఎల్ ఓ దరఖాస్తు తీసుకొని రిసీవ్డ్ అప్లికేషన్ పైకి పంపు తామని చెప్పి సంవత్సరం గడిచిన తర్వాత డీసీఎల్ మళ్లీ ఎంక్వయిరీ చేయడం సరైనది కాదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి డబ్బులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన , ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చెన్నప్ప, కార్మికులు, బాలరాజ్, అశోక్, పద్మమ్మ, రాజు, శ్రీను మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో సైకిల్ ర్యాలీ



మక్తల్ : నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా మక్తల్ స్టేడియం గ్రౌండ్ నుంచి పురవీధుల గుండా 30 మంది బాల బాలికలు సైకిల్ తొక్కండి ఆరోగ్యంగా ఉండండి.. ఆరోగ్యమే మహాభాగ్యం.. భారత్ మాతాకీ జై అంటూ నినదిస్తూ ప్రజలలో అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బీ.గోపాలం జెండా ఊపీ ర్యాలీ ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018 జూన్ 3 నుంచి ప్రపంచవ్యాప్తంగా సైకిల్ దినోత్సవం జరుపుకొని ,సైకిల్ తొక్కడం మూలంగా కలుగు ప్రయోజనాలు వివరించారు. శారీరక శ్రమతో ఫిట్నెస్ ఉంటుందని ,రోగ నిరోధక శక్తిని పెంచు తుందని, వాయు ,శబ్ద కాలుష్యాన్ని తగ్గిస్తుందని, మానసిక ఆరోగ్యానికి మంచిదని, చురుకుతనం, గుండె ,రక్తనాళాలు, ఊపిరితిత్తులు ,కీళ్ల కదలికలు, కండరాలు, ఎముకలు, సైకిల్ తొక్కడం మూలంగా ధృఢంగా ఉంటాయన్నారు. మనుషులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని , కొవ్వు స్థాయిని తగ్గిస్తుందని, సామాన్య మానవుని గమ్యానికి చేర్చేది సైకిల్, ధనవంతులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామంకు ఉపయోగపడేది సైకిల్, ఇంధనం లేకుండా తక్కువ ఖర్చుతో ప్రయాణించేది సైకిల్ (తొక్కుడు బండి) అన్నారు. ఈ నెల 3న జరగాల్సిన నారాయణపేట జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను వర్షం కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలో నిర్వహించే తేదీని ప్రకటించనున్నట్లు ఆ యన తెలిపారు. ఈ ర్యాలీలో పీఈటీలు బీ.రూప, సీ. అమ్రేష్ ,ఎస్. రమేష్ కుమార్, 30 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

మండలంలోని భారీ వర్షం

- ఆనందంలో అన్నదాతలు
- సాగుకు శ్రీకారం



గట్టు : మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారు జామున వరకు భారీ వర్షం కురిసింది. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తెలో విత్తనం పెట్టుకో వటానికి సరైన వర్షం అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మే నెల మొత్తం ఎండవేడిమి తట్టుకోలేక అల్లడిపోయారు. తాజాగా కురిసిన వర్షానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో రైతులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రంలో వర్షాలు ప్రారంభ మయ్యాయి. మే మాసంలో కురిసిన భారీ వర్షానికి రైతులు భూములను దుక్కులు దున్నీ విత్తనాలు చేశారు. ఇప్పటికే 50 శాతం మంది రైతులు వారి పొలాలలో ప్రత్తి, ఆముదాలు, కందులు, విత్తనాలను తాటారు రైతులు ముందుకు వస్తున్నారు. ము ఖ్యంగా ఈ ప్రాంతంలో సీడ్ పత్తిని అధికంగా సాగుచేస్తారు. అందుకు రైతాంగం ఇప్పటికే కొన్ని నీటి ఆధారంగా ఉండే భూములలో సీడ్ పత్తి విత్తనాలు నాటారు. ఈ సారి రైతులు ఆశించిన మేర వర్షాలు కురుస్తాయని గట్టి నమ్మకంతో వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. విత్తన దుకాణాలలో నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుండా ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గట్టి చర్య లు తీసుకుంది. ఎరువుల పంపిణీ, యూరియా సకాలంలో అందిస్తే రైతులు ఈ సారీ పంటలు సాగు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాకు 3 లక్షల 75 వేల పాఠ్యపుస్తకాలు

నవతెలంగాణ - నారాయణపేట

పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ రాష్ట్రం నుంచి జిల్లాకి పాఠ్యపుస్తకాలు వచ్చాయని విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారా యణపేట జిల్లాకు 3 లక్షల 90 వేల పాఠ్యపుస్తకాలు అవసరం కాగా.. 3 లక్షల 75 వేల పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. సోమవారం నుంచి జిల్లాలోని ఎమ్మార్సీ భవనాలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరి ంటెండెంట్ నరసింహా రెడ్డి,హెచ్. భానుప్రకాష్, పాఠ్య పుస్తకాల పంపిణీ అధికారి సాయినాథ్ పాల్గొన్నారు.





అన్నదానం

మక్తల్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ముగింపు ఉత్సవాల సంద ర్భంగా నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పట్టణంలోని స్థానిక పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలుగు తల్లి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనం తరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చే పట్టారు. మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జలమయమైన ..
రోడ్డుకు మరమ్మతులు

నవ తెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి రోడ్డు జలయమై వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. దీంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి , మండల నాయకులు జలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు ఈ సందర్భంగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రహదారిపై ఉన్న వర్షపు నీటిని బయటికు పంపిం చడానికి కాలువను తీయించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ధరూర్ మండలం కేంద్రంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రహదారిపై నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బంది పడాల్సి వచ్చింది. దీంతో ఆ వర్షపు నీరును బయటికి తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ధరూర్ మండలం అధికారులను కోరారు. ఆయన వెంబడి ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జాకీర్, వెంకటేష్, ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



విద్యార్థులకు అవగాహన : ఏఎస్ఐ శ్రీదేవీ



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు షీ టీం పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుండి కష్టపడి బాగా చదవాలని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు.నారాయణపేట జిల్లా పరిధిలో షీ టీం పోలీసులు విద్యార్థులు, మహిళలకు అండగా ఉండటం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేసిన, సోషల్ మీడియా వేదికగా మహిళను వేధించిన, ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో పెడతామంటూ బ్లాక్మెయిల్ చేసిన అలాంటివారు జిల్లా షీ టీమ్ పోలీస్ సెల్ నెంబర్ 8712670398 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 లేదా డయల్ 100 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమిన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.